Namasthe Telangana Dt 20/07/15




# నాడు మొదళ్లు.. నేడు పచ్చని చెట్లు

## ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ విధానంతో మంచి ఫలితాలు

మలక్‌పేట, జూలై 19 : మెట్రో నిర్మాణ పనుల సందర్భంగా ఎన్‌హెచ్-9 జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న పెద్దపెద్ద చెట్లను నరికివేయకుండా మెట్రో అధికారులు ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ విధానానికి శ్రీకారం చుట్టారు. వ్యయంతో కూడుకున్న పనైనప్పటికీ ఖర్చుకు వెనకాడకుండా మెట్రో అధికారులు మెట్రో కారిడార్ నెం.2 ఎల్‌బీనగర్ నుంచి మియాపూర్ రూట్‌లో వందలాది చెట్లను నరికివేయకుండా ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ విధానం ద్వారా ఒకచోట నుంచి మరో చోటికి తరలించి జాతీయ రహదారికి ఇరువైపులా నాటారు. దీంతో ఏళ్ల నాటి చెట్లు నరికివేతకు గురి కాకుండా కాపాడబడ్డాయి. మూడేళ్ల క్రితం నాటిన చెట్ల మొదళ్లు నేడు రోడ్డుకు కొత్తశోభను తెచ్చిపెట్టాయి. ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ అంటే.. చెట్టుకున్న కొమ్మలను నరికి మొదళ్లను అలాగే ఉంచుతారు. వాటికి రసాయన పదార్థాన్ని పూసి జనుప సంచులతో కప్పి ఉంచుతారు. ఆ తర్వాత చెట్టుకు ఉన్న ప్రధాన వేరును వదిలి, మొదలు చుట్టు ఉన్న పక్క వేర్లను తొలగించి చెట్టును ఇరువై రోజుల వరకు అలాగే ఉంచుతారు. అనంతరం చెదలు రాకుండా గ్యామాగ్జిన్ ఫౌడర్ చల్లుతారు. అవసరం ఉన్నచోట నాటుతారు.